Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

## జీవన్ అక్షయ్ - 3 (టేబుల్ నెం. 170)

ఈ ప్లాన్ ద్వారా అందుబాటులో ఉండే వివిధ యాన్యుటీ (పెన్షన్) ఆప్షన్‌లు

### ఆప్షన్ వివరములు :

1) జీవితకాల యాన్యుటీ
2) 5,10,15, లేదా 20 సం॥లకు గ్యారంటీ గల యాన్యుటీ మరియు జీవితకాలమునకు యాన్యుటీ
3) కొనుగోలు మొత్తమును వాపస్ తీసుకొనుటకు అవకాశమున్న యాన్యుటీ
4) సం॥నకు సరళరీతిన 3% చొ॥న పెరుగుదలతో కూడిన జీవిత కాలయాన్యుటీ
5) పెన్షన్‌దారు మరణానంతరం 50% యాన్యుటీ జీవిత భాగస్వామికి జీవితాంతం లభించు సౌలభ్యము గల జీవితకాల యాన్యుటీ.

❖ యాన్యుటీ సం॥నకు, అర్థసం॥నకు 3 మాసములు మరియు ఒక మాసము వాయిదాలలో చెల్లించబడును. కాని కనీస యాన్యుటీ మొత్తము సం॥నకు 3000/-, 6 నెలలకు1500/ - 3 నెలలకు 750/-, నెలకు రు. 250/-లు ఉండవలెను.

❖ యాన్యుటీ ఖరీదు చేయు మొత్తము అధికముగా ఉన్న యెడల యాన్యుటీ మొత్తములో పెరుగుదలను అనుమతించడం ద్వారా ప్రోత్సాహకములు ఇవ్వబడును.

**యాన్యుటీ మొదలైన పిదప పెన్షన్ దారు మరణించిన యెడల :**

(ఎ) ఆప్షన్-1 యందు : యాన్యుటీ ముగియును.

(బి) ఆప్షన్-2 యందు : గ్యారంటీ పీరియడ్‌లో మరణం సంభవించిన యెడల గ్యారంటీ పిరియడ్ ముగియు వరకు నామినీకి యాన్యుటీ చెల్లించబడును. గ్యారంటీ పిరియడ్ ముగిసిన పిదప మరణం సంభవించిన యెడల యాన్యుటీ ముగియును.

(సి) ఆప్షన్ 3 యందు యాన్యుటీ ముగియును మరియు కొనుగోలు మొత్తము నామినీకి వాపసు చేయబడును.

(డి) ఆప్షన్ 4యందు యాన్యుటీ ముగియును.

(ఇ) ఆప్షన్ - 5 యందు : పెన్షన్‌దారు యాన్యుటీ ముగిసి పెన్షన్ 50% పెన్షన్‌దారు జీవిత భాగస్వామికి చెల్లించబడును. జీవితభాగస్వామి పెన్షన్‌దారు కన్నాముందే మరణించిన యెడల యాన్యుటీ చెల్లించబడదు.

**❖ అర్హత నిబంధనలు మరియు ఇతర అంశములు :**

(ఎ) కనీస ప్రవేశ వయస్సు : 40 సం॥
(బి) గరిష్ఠ ప్రవేశ వయస్సు : 79 సం॥
(సి) కనీస కొనుగోలు మొత్తము: రు. 50,000 లేదా కనీసం సం॥నకు 3000/- రాబడి ఇవ్వగల మొత్తము.

❖యాన్యుటీ మొత్తమునకు అది చెల్లించవలసిన కాలమంతటికీ నిర్దిష్టమైన హామీ కలదు.

## ఫ్యూచర్ ప్లస్ - (టేబుల్ 172)

★ ఈ పాలసీ బీమారక్షణతోనూ మరియు బీమా రక్షణ లేకుండాను పూర్తి ఇన్వెస్ట్‌మెంట్ పాలసీగానూ తీసుకొనవచ్చును.

★ ఈ పాలసీలో పాలసీదారుడు కట్టిన డబ్బుతో అతని పేర యూనిట్లలో పొదుపు చేయబడుతుంది. ఈ యూనిట్లు పాలసీదారుని ఎంపిక ఆధారముగా క్రింద వివరించిన నాలుగు రకాల ఫండ్‌లలో పెట్టుబడి పెట్టబడతాయి.

| ఫండ్ రకాలు | ప్రభుత్వ లేదా ప్రభుత్వం గుర్తించిన పెట్టుబడులలో | తక్కువ కాల పెట్టుబడులలో (గవర్నమెంట్ సెక్యూరిటీలతో కలిపి) | ఈక్విటీ షేర్లలో |
|---|---|---|---|
| బాండ్ ఫండ్ | 80%కి తగ్గకుండా | 100% | NIL |
| ఇన్‌కం ఫండ్ | 70%కి తగ్గకుండా | 90%కి మించకుండా | 20%కి మించకుండా |
| బాలన్స్ ఫండ్ | 60%కి తగ్గకుండా | 80%కి మించకుండా | 30%కి మించకుండా |
| గ్రోత్ ఫండ్ | 30%కి తగ్గకుండా | 50%కి మించకుండా | 60%కి మించకుండా |

★ మెచ్యూరిటీ తేదీన పాలసీదారుకి ఖాతాలోకి యూనిట్ల మొత్తం బిడ్ విలువతో పెన్షన్ కొనుగోలు చేయబడుతుంది. ఈ మొత్తములో 1/3 వంతు కమ్యుటేషన్ రూపంలో వెనుకకు తీసుకునే అవకాశం కలదు.

★ బీమారక్షణతో తీసుకొన్న పాలసీలతో కాలపరిమితిలోపు పట్టాదారు మరణిస్తే అతని ఖాతాలోని యూనిట్ల బిడ్‌విలువ మరియు బీమామొత్తం నామినీ పొందవచ్చును. లేదా తన పేర ఈ మొత్తముతో పెన్షన్ కొనుగోలు చేయవచ్చును.

★ బీమారక్షణ లేని పాలసీలలో పాలసీదారు కాలపరిమితిలోపు మరణిస్తే యూనిట్లు కేటాయించబడే మొత్తం ఉంటుంది.

★ 2 సం॥లు దాటిన తరువాత పాలసీ సరెండర్ చేస్తే పూర్తి బిడ్ విలువ పాలసీదారులకు లభిస్తుంది.

★ వయోపరిమితి : 18-65 సం॥లు

★ కనీస ప్రీమియం:రు.10,000(సింగిల్) రు.5000/-(రెగ్యులర్)

★ ప్రీమియం చెల్లింపు : సం॥ లేదా అర్థసంవత్సరము

★ కనీస డిఫర్‌మెంటు : పీరియడ్ 5 సం॥లు :
కనీస వెష్టింగ్ వయస్సు : 40 సం॥లు

### అదనపు ఆకర్షణలు :

★ 3 సం॥లు ప్రీమియం కట్టిన పాలసీదారులకు ఖాతాలో వుండవలసిన కనిష్ఠ యూనిట్ల సంఖ్యకు లోబడి కాలపరిమితిపై మొత్తం బీమారక్షణ ఉంటుంది.

★ ప్రమాదబీమా ప్రీమియం రేట్లు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో రు.1000/- బీమా మొత్తానికి 50 పైసల ప్రీమియంతో అదనపు బీమా మొత్తం అందజేసే సౌకర్యం.

★ నిర్ణీత విషమ వ్యాధులలో ఏది సంక్రమించినా దీనికి సంబంధించిన మరొక బీమా మొత్తము క్రిటికల్ ఇల్‌నెస్ రీడర్ ద్వారా పొందవచ్చును.

★ నాలుగురకాలలో మొదటిదైన బాండ్‌ఫండ్‌కు సాలుసరి 3% కనీస వృద్ధిరేటుకు గ్యారంటీ ఇవ్వబడుతుంది. అందుకు పాలసీ కాలపరిమితి కనీసం 10 సం॥లు ఉండవలెను.

★ ఒక ఫండ్ నుండి వేరొక ఫండ్‌కు ఏడాదికి 4 సార్లు బదిలీ చేసుకొనే సౌకర్యం కలదు.

*Insurance is the subject matter of solicitation*

"శివజ్యోతి" మెగా ఆఫ్‌సెట్, MTM. Ph : 229044

## స్వర్ణోత్సవ శుభవేళలో మా సేవకు పునరంకితమౌతున్నాం

INSURING LIVES
2005 50 2006
ENSURING SMILES

**వృద్ధాప్యంలో ఆర్థిక అవసరాలకు అనువైన మా పెన్షన్ పథకాల సమాహారం మీ కోసం**

## లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

**మచిలీపట్నం డివిజన్**

ఇది పాలసీలకు సంబంధించిన క్లుప్తమైన సమాచారము మాత్రమే. పూర్తి వివరములకు సమీపములోని బ్రాంచి / డెవలప్‌మెంట్ ఆఫీసరు / ఏజెంటును సంప్రదించగలరు.

Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

మనదేశములో పెన్షన్ సదుపాయము ఏర్పాటు చేసుకొనవలసిన ఆవశ్యకతను చాలా కొద్దిమంది మాత్రమే గుర్తిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వృద్ధాప్యములో ఆసరాకోసం వారి వారి కుటుంబ సభ్యులపై ఆధారపడటం తరతరాల నుండి మన సాంప్రదాయముగా వచ్చుచున్నది. వృద్ధాప్యములో ఉన్న తల్లిదండ్రులను చూసుకొనడం, పిల్లల విద్యాభ్యాసము పిల్లల పెళ్ళిళ్ళు, గృహనిర్మాణము మొ॥నవి కుటుంబములో ప్రధాన ఆర్జనాపరునియొక్క ముఖ్య బాధ్యతలు. అందువలన కూడా ఎవరూ పదవీ విరమణానంతరము నికరమైన ఆదాయము పొందదానికి తగిన ఏర్పాటు చేసుకొనుటలేదు.

పెరిగిపోతున్న పట్టణ నాగరికతా సాంప్రదాయాలు, ఉమ్మడి కుటుంబాల విలువలలో నిరంతరము జరుగుతున్న మార్పులు తద్వారా ఏర్పడుచున్న చిన్న కుటుంబాలు వృద్ధాప్యములో రక్షణ లభించదనే భయము, పెరుగుతున్న ఆయుః ప్రమాణాల వల్ల పొదుపు చేసుకున్న మొత్తమును మించి జీవించడం ఆర్థికరంగంలో చోటుచేసుకుంటున్న మార్పులవలన పెట్టుబడులపై వృద్ధిరేటు తగ్గిపోవడం, ద్రవ్యోల్బణము కారణముగా కొనుగోలు శక్తి క్షీణించడం వంటి సాంఘిక సమస్యలకు పరిష్కారము కనుగొనే దిశగా అధ్యయనం చేసి భారతప్రభుత్వము OASIS (Old Age Social and Income Security) అను ప్రాజెక్టును స్థాపించింది.

ఆయుష్షులో వృద్ధి యదార్థమని పెన్షన్ లెక్కలు, OASIS రిపోర్టులు ధృవీకరించుచున్నవి. కాలక్రమములో వృద్ధాప్యముతో పాటు వైద్యఖర్చులు కూడా పెరుగుచున్నవి. గత అనుభవము ప్రకారము స్త్రీల ఆయుః ప్రమాణాలలో చూపబడుచున్న ఎదుగుదల అందువలన జీవిత భాగస్వామికి వృద్ధాప్యములో చేయవలసిన కేటాయింపుల అవసరాన్ని సూచిస్తుంది.

మనిషి ఆందోళనతో కూడిన ఆధునిక నగర జీవనాన్ని గడుపుచున్నా లేక ప్రశాంతమైన గ్రామీణ జీవనాన్ని గడుపుచున్నా వృద్ధాప్యములో ఒక క్రమబద్ధమైన ఆదాయము వుండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుచేత ప్రస్తుత మరియు భవిష్యత్ అవసరాలు తీర్చుకొనగల ప్రణాళికాబద్ధమైన కృషి ఎంతైనా అవసరము.

మీరు పెన్షన్ సదుపాయము లేని ఉద్యోగము చేయుచున్నారా? లేక స్వతంత్రంగా వ్యాపారం చేస్తున్నారా? పదవీ విరమణానంతరం ఎవరికీ భారం కాకుండా స్వతంత్రజీవనం సాగించాలని అభిలషిస్తున్నారా? అయితే మీ ముందుంది మా పెన్షన్ పథకాల శ్రేణి. మీకు అనువైన పథకాన్ని యిప్పుడే ఎంచుకోండి. కోరుకున్న సమయానికి నిరంతరాదాయాన్ని పొందండి. ప్రశాంత జీవితాన్వేషణలో మేమెప్పుడూ మీకు తోడుంటాం !

## న్యూ జీవన్ సురక్షా - టే.147 | న్యూ జీవన్ ధార - టే.148

ఈ పథకాలలో ప్రణాళికా బద్ధంగా నియమిత కాలానికి వాయిదా చెల్లింపుల ద్వారా పాలసీలను తీసుకొనిన యెడల అధిక మొత్తముతో పెన్షన్ ఫండ్‌ను ఏర్పరచవచ్చు.

పెన్షన్ నందు 25% (రివర్షనరీ, ఫైనల్ బోనస్‌తో కలిపి) కమ్యుటేషన్ రూపంలో పొందే సౌకర్యం కలదు. ఈ మొత్తము టాక్స్ పరిధిలోనికి రాదు.

వెస్టింగ్ తేది నాటికి ఉన్న నోషనల్ క్యాష్ ఆప్షన్ మొత్తము ఈ క్రింది ఆప్షన్స్‌తో ఒకదానికి కొనుగోలు చేయుటకు వినియోగించబడును.

★ జీవితకాల పెన్షన్
★ జీవితకాల పెన్షన్ (కొనుగోలు మొత్తం తిరిగి చెల్లింపబడే విధంగా)
★ 5,10,15,20 సం॥లకు గ్యారంటీ గల జీవిత కాల పెన్షన్.
★ కుటుంబ పెన్షన్ నందు కొనుగోలు దారు జీవించి ఉన్నంతవరకు పెన్షన్ చెల్లించబడును. అతని మరణానంతరం జీవిత భాగస్వామికి 50% పెన్షన్ రూపంలో జీవితాంతము చెల్లించబడును.
★ ప్రతి సంవత్సరము 3% వార్షిక ప్రాతిపదికన పెరుగుదలకు అవకాశము గల జీవితకాల పెన్షన్

అమలులో గల నిబంధనలననుసరించి ఇన్‌కంటాక్సు రిబేటు వర్తించును. ఈ రిబేటును కూడా పరిగణనలోనికి తీసుకొని పెట్టుబడిపై రాబడిని లెక్కించినచో వృద్ధిగణనీయముగా ఉండును.

మోడ్ రిబేటు మరియు అధిక క్యాష్ ఆప్షన్ పై రిబేటు ఈ పాలసీ యందు లభించును.

**ఇతర అంశాలు :**

| | |
|---|---|
| ప్రవేశ వయస్సు | : 18 సం॥ల నుండి 65 సం॥ (Last Birth Day) |
| వెస్టింగ్ వయస్సు | : 50 సం॥ల నుండి 79 సం॥ (Last Birth Day) |
| డిఫర్మెంట్‌కాలము | : 2 సం॥ల నుండి 35 సం॥ (Last Birth Day) |
| Mode | : Single, Yly, Hly, Qly, Monthly, SSS |
| కనీస సింగిల్ ప్రీమియం | : రు. 10,000/- |
| కనీస వార్షిక ప్రీమియం | : రు. 2,500/- |
| కనీస క్యాష్ నోషనల్ ఆప్షన్ | : రు. 50,000/- (రెగ్యులర్ ప్రీమియం పాలసీలకు) |

పెన్షన్ చెల్లింపులకు YIY, Hly, Qly, Monthly Modes ద్వారా చేయబడును.

నామమాత్రపు ప్రీమియం అదనంగా చెల్లించి టరమ్ రైడర్ సదుపాయము పొందవచ్చును. ఈ సదుపాయము వల్ల పాలసీదారుకు డిఫర్మెంటు కాలమునందు ఆకస్మికమరణము సంభవిస్తే టర్మ్ ఎష్యూరెన్స్ బీమామొత్తము 'నామినీకి' చెల్లించబడును. ఈ సదుపాయము వార్షికప్రీమియం ప్లాన్ వారికి మాత్రమే.

## జీవన్ నిధి (టేబుల్ నెం.169)

✧ లాభాలతో కూడిన మరియు డిఫరెంట్ కాలమునందు బీమా రక్షణతో కూడిన యాన్యుటీ పథకము
✧ వెస్టింగ్ తేది నాటికి పాలసీపూర్తిగా అమలులో ఉన్న యెడల బీమా మొత్తము గ్యారంటీ మొత్తములతోపాటు సింపుల్ మరియు టెర్మినల్ బోనస్ ఉన్న యెడల అవి యాన్యుటీ రూపంలో బదిలీ చేయబడును.
✧ యాన్యుటీ మొత్తము నందు 1/3వ వంతు కమ్యుటేషన్ రూపంలో పొందే సౌకర్యం కలదు.
✧ డిఫర్మెంట్ కాలమునందు పాలసీదారు మరణించిన యెడల బీమా మొత్తము గ్యారంటీ మొత్తము బోనస్ మొత్తము ఉన్నయెడల అదియును నామినీకి చెల్లించబడును.
✧ యాన్యుటీ తేదినాటికి పట్టాదారు జీవించి ఉన్నయెడల లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నుండి గాని మరే ఇతర ఇన్సూరెన్స్ కంపెనీ నుండి గాని యాన్యుటీ ఖరీదు చేసుకొను అరుదైన అవకాశము కలదు.
✧ ఆదాయపన్ను నిబంధనల ప్రకారము చెల్లించిన ప్రీమియంపై పన్ను రాయితీ కలదు.
✧ పాలసీపూర్తి బీమామొత్తమునకు అమలులో ఉన్న యెడల పూర్తికాబడిన ప్రతీ సం॥నకు ప్రతివెయ్యి బీమామొత్తమునకు రు.50/- చొ॥న మొదటి 5 సం॥లకు గ్యారంటీడ్ ఎడిషన్ జమ అగును.
✧ '6'వ సం॥ నుండి పాలసీ లాభాలలో భాగంపంచుకొని కార్పొరేషన్ వారు ప్రకటించిన బోనస్‌లు పొందగలదు.
✧ కొంత అదనపు ప్రీమియం చెల్లింపుతో 'యాక్సిడెంట్ బెనిఫిట్ ఆప్షన్' టర్మ్ఎష్యూరెన్స్ రైడర్ ఆప్షన్', 'క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ ఆప్షన్' ప్రీమియం వెయివర్ బెనిఫిట్ ఆప్షన్ వంటి అదనపు సౌలభ్యాలను పొందవచ్చును.

**ఇతర అర్హతలు మరియు అంశములు :**

(ఎ) కనీస ప్రవేశవయస్సు : 18 సం॥ నిండియుండవలెను.
గరిష్ఠ వయస్సు : 65 సం॥
(బి) కనిష్ఠబీమామొత్తము : రు.50,000/-
గరిష్ఠబీమామొత్తమునకు పరిమితి లేదు.
(సి) కనీస సాంవత్సరిక ప్రీమియం: రు. 3000/-
సింగిల్ ప్రీమియం రు. 10,000/-
(డి) కనీస డిఫర్మెంట్ వ్యవధి: సింగిల్ ప్రీమియంనకు 6 సం॥లు
రెగ్యులర్ ప్రీమియంనకు 5 సం॥లు
గరిష్ఠ డిఫర్మెంట్ వ్యవధి : 35 సం॥లు
(ఇ) వెస్టింగ్ నాటికి కనీస వయస్సు: 40 సం॥లు (గతజన్మదినానికి)
గరిష్ఠ వయస్సు : 75 సం॥లు